# విద్యార్థులు విలువలు పెంపొందించుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య
- శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు మండలాల విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

లక్షెట్టిపేట, డిసెంబర్ 9: విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి మానవత విలువలు పెంపొందించుకోవాలని లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. పట్టణంలోని గురునానక్ గార్డెన్స్‌లో శనివారం శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, మానవతా విలువలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రోజురోజుకు భారతీయ సంస్కృతి, మానవతా విలువలు మర్చిపోతున్నారని సత్యసాయి సేవా సమితి ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం చాలా అభినందనీయమన్నారు. చిన్నతనం నుంచే తల్లిదండ్రు లు, గురువుల, పెద్దల విలువలు తెలుసుకోవాలని మన భారతీయ సంస్కృతిపై గౌరవ మర్యాదలు చాలా గొప్పవని వాటిని గుర్తు చేశారు. రెండు రోజుల పాటు లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మూడు మండలాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఇంత మంచి అవకాశం కల్పించారని అది ప్రతి విద్యార్థి అదృష్టంగా భావించి తోటి విద్యార్థులకు ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయం చెప్పి విలువలు పెంచాలన్నారు. మంచి పట్టుదల క్రమశిక్షణతో చదివి మంచి ఉన్నత స్థానంలో ఉండేందుకు విద్యార్థులు ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. సుమారు రెండు వందల మంది విద్యార్థులు ఈఅవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులకు మంచి వసతి, భోజన సౌకర్యం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగాఆధ్యాత్మిక నిపుణులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షుడు కిషోర్, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, కొత్త వెంకటేశ్వర్లు, గుండ రవీందర్, వొజ్జల రాజమౌళి, సత్యసాయి సేవా సమతి సభ్యులు గంప రవీందర్, రమేశ్, శ్రీనివాస్, సుధాకర్, ఉత్తూరి శ్రీనివాస్, కవి, రోజారాణి, సుమతి, సరోజ, వక్తలు సంపత్, సాయి పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

కాసిపేట, డిసెంబర్ 9 : కార్మికుల హక్కుల సాధ న టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై టీబీజీకేఎస్ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు కార్మికులకు అనేక హక్కులను సాధించామని, కార్మికుల పక్షాన ఉండి టీబీజీకేఎస్‌కే కార్మికుల మద్దతు ఉండాలన్నారు. వచ్చే సింగరేణి యూనియన్ ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను అధిక మెజార్టీతో కార్మికులు గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ నాయకులు సం పత్, రాజన్న, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు క్రీడా పోటీలు



బెలూన్లు గాల్లో వదిలి పోటీలను ప్రారంభిస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 9: సింగరేణి వ్యాప్తంగా ఉన్న 28 అధికారుల క్లబ్ సభ్యులకు సీసీసీ నస్పూర్ బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో క్రీడాపోటీలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, కార్పొరేట్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జీఎం జక్కం రమేశ్‌తో కలిసి శనివారం క్రీడాపతకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అధికారుల కుటుంబసభ్యులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం సింగరేణి సంస్థలో ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను పక్కన బెట్టి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సేవా అధ్యక్షురాలు రాధా కుమారి, అధికారుల సంఘం కేంద్ర ఉపాధ్యక్షుడు ఏవీ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్, క్రీడల కన్వీనర్ డాక్టర్ రమేశ్‌బాబు, కో–కన్వీనర్ తిరుపతి, అన్ని ఏరియాల అధికారులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శ్రీరాంపూర్



మహా మండల పడిపూజ చేస్తున్న నంబూద్రి గురుస్వామి, నరహరి గురుస్వామి

శ్రీరాంపూర్, డిసెంబర్ 9: శ్రీరాంపూర్‌కాలనీ ప్రగతీస్టేడియం వద్ద హన్మాన్ మందిర్‌లో శుక్రవారం అర్ధరాత్రి వరకు అయ్యప్ప స్వాములు సామూహికంగా జిల్లా స్థా యిలో అయ్యప్ప సాముల మాహా సంగమం, మండల పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు మెడవేణ చందర్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ఆధ్వర్యంలో అయ్య ప్ప స్వాములు, భక్తులు 108 మంది మహిళా మా తలు, దివ్యజ్యోతులు, మంగళహారతులతో ఆర్‌కే 8కాలనీ గణేశ్ మందిర్ నుంచి బయలు దేరి శ్రీరాంపూర్ పూరవీధుల్లో నగర సంకీర్తనతో అయ్య ప్ప స్వాములు పేటతుల్లి నృత్యాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కేరళ తాంత్రికులు సంజీవ నంబూద్రి గురుస్వామిచే అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజ, 18దివ్య పదునెట్టాంబడి కలుశాల పూజ, అభిషేకాలు నిర్వహించారు. 18 కళశాల పూజ 18 రకాల పూలాభిషేకాలు, నైవేద్యాలు ఏర్పాటు చేసి భక్తులను దైవ చింతనలో ముంచేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, నడిపెల్లి దివాకర్‌రావు, మాజీ జడ్పీటీసీ రాచకొండ ఆశాలత వెంకటేశ్వర్‌రావులు భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాధాలు ఏర్పాటు చేశారు. ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు, వనపర్తి రాజేశ్‌లు పాల్గొని పూజలు చేశారు.

- **నిప్పుల్లో నడిచిన అయ్యప్ప స్వాములు**

శ్రీరాంపూర్‌లో అయ్యప్ప స్వాములు, భక్తులు మహా మండల పడిపూజ కార్యక్రమంలో భాగంగా భక్తులు పాప ప్రక్షాలణకు, భగవంతునిపై నమ్మకంతో భగభగ మెరిసే ఎర్రటి నిప్పులు (అగ్నిగుండాలు)ల్లో 2 వేల మంది ఆయ్యప్ప స్వాములు నడిచారు. రాత్రి ఓంటిగంట వరకు కూడా ఎంతో ఆసక్తితో అఖండ భజనా కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి షరణు ఘోష నామస్మరణతో శ్రీరాంపూర్ కాలనీ మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ సలహాదారులు తోట వెంకటేశం, ఏరియా ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశం, ఉపాధ్యక్షులు వంగ శివకుమార్, కార్యదర్శి ముల్కల్ల రవికృష్ణ, సాదుల సురేందర్, ఐలయ్య, హరీష్, శ్రావణ్, బన్నీ, సీహెచ్ లోహిత్, పుట్ట రవి, ప్రాసాద్, బొద్దున రమేశ్, చారి, రామలింగం, కుమారస్వామి, ఆర్ మధు, క్రాంతి, దాసరి నవీణ్, సీహెచ్ సదానందం, వేణు, రాజు, రమేశ్, కే శ్రీనివాస్, శివారెడ్డి, బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, రంజిత్, శ్రీకాంత్, ఐలయ్య, వంగ శ్రీనివాస్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



14వ వార్డులో రోడ్డుపై వేసిన పందిరి, రోడ్డుకు అడ్డంగా పెట్టిన మొక్కలు



సీసీ రోడ్డును ఆక్రమిస్తూ పెట్టిన బండరాళ్లు, మొరం

# మున్సిపాలిటీలో రోడ్ల ఆక్రమణ

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

లక్షెట్టిపేట, డిసెంబర్ 9: గతంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన లక్షెట్టిపేట మున్సిపాలిటీలో కొంత మంది రోడ్లను ఆక్రమించి పందిళ్లు వేసి పూల మొక్కలు నాటుతున్నారు. మరి కొన్ని వాడల్లో ఏకంగా సీసీ రోడ్లను ఆక్రమిస్తూ బండరాళ్లు పెట్టి మొరంతో నింపి కబ్జా చేస్తున్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం నూతనంగా ఇండ్ల నిర్మాణం చేయాలంటే పక్కగా 30 ఫీట్ల రోడ్డు ఉంటేనే ఇంటి నిర్మాణాలకు అనుమతులు వస్తున్నాయి. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న సమయంలో పట్టణం మొత్తం చిన్న చిన్న రోడ్లు ఉండేవి. అయిన కూడా ప్రజలను ఇబ్బంది పెట్ట కూడదని అప్పటి ప్రభుత్వం ప్రతీ వాడల్లో లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లను చుదును చేసి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్లను వేసింది. కానీ కొన్ని ప్రాంతాల్లో కొంత మంది ఇంటి యజమానులు ఇరుకు రోడ్లు అని చూడకుండా రోడ్లపై పక్కగా పందిళ్లు వేయడం, రోడ్డుకు అడ్డంగా మొక్కలు పెట్టడంతో పక్కన ఉన్న ఇండ్లకు అదేవిధంగా ఇంటి నిర్మాణం చేసుకుందా మనుకునే ప్రజలు వాహనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. కొన్నిచోట్ల ఇటీవల నూతనంగా వేసిన సీసీ రోడ్లను కూడా కబ్జా చేసి మొరంతో ఏకంగా సీసీ రోడ్డుపైనే కట్టలా పోసి బండరాళ్లు పెట్టి ఆక్రమించి కాలనీవాసులు ఇబ్బంది పడేలా చేస్తున్నారు. మున్సిపల్ అధికా రుల దృష్టికి రోడ్లను ఆక్రమిస్తున్నారని మొరపెట్టుకున్నా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు ప్రజల మాటను గాలికి వదిలేస్తున్నారు. ప్రజలకు ఉన్న సమస్యను నేరుగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఉన్నా ఆక్రమణ దారుల కంట పడితే నానా మాటలు అంటారని లికితపూర్వకంగా ఫిర్యాదు చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆక్రమణకు గురైన మున్సిపాలి టీలోని రోడ్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకుని రోడ్లపై వెలిసిన పందిళ్లు, బండరాళ్లు, మొక్క లను తొలగించి రహదారులు రూపురేఖలను మార్చి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని ప్రజలు కోరుతున్నారు.

### రోడ్లను ఆక్రమిస్తే చర్యలు..



మున్సిపాలిటీ రోడ్లను ఆక్రమించి పందిళ్లు వేసినా రోడ్లపై అక్రమంగా తాత్కాలిక, పర్మినెంట్ నిర్మాణాలు వేసినా వారిపై చర్యలు తీసుకుంటాం. మంచి మాటతో ఒకసారి తొలగించమని చెప్పుతాం. వాళ్లు తొలగించకుంటే ఏలాంటి సమాచారం లేకుండా కూడా తొలగించే అధికారం మున్సిపాలిటీకి ఉంటుంది. ఎవరూ రోడ్లను ఆక్రమించకూడదు వాహనదారులు కానీ ప్రజలు కానీ ఇబ్బంది పడేట్లు చేయకూడదు.

**- కల్లెడ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ లక్షెట్టిపేట**

## జూనియర్ సివిల్ జడ్జిగా గడ్డం మేఘన

కాసిపేట, డిసెంబర్ 9 :మండలంలోని దేవాపూర్‌కు చెందిన గడ్డం మేఘన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. ఈ నెల 1న హై కోర్టులో ఇంటర్వ్యూ నిర్వహించి శుక్రవారం సాయంత్రం ఫలితాలు ప్రకటించగా మేఘన జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులయ్యారు. జూనియర్ సివిల్ జడ్జి ఎంపికలో ప్రిలిమ్స్, మెయిన్స్‌లో అర్హత సాధించి ఎంపికైంది. మేఘన పదో తరగతి వరకు దేవాపూర్ స్కూల్‌లో చదువుకొని 9.8 జీపీఏ సాధించింది. ఇంటర్‌లో 96 శాతం మార్కులు సాధించింది. డిగ్రీ కరీంనగర్‌లో చదివి 9.8 సీజీపీఏ సాధించింది. ఎల్ఎల్‌బీ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చదివి రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. ప్రస్తుతం జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. మేఘన జడ్జిగా ఎంపిక కావడంపై పలువురు అభినందలు తెలిపారు.